


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు : 10





## ఇందిరమ్మలో అధికారుల చేతివాటం

ఇండ్ల నిర్మాణం పేరుతో ఘరానా దోపిడి

ఏఈ మాటను పక్కనపెట్టిన పంచాయతీ సెక్రటరీ

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు..... పిడి

వరిగుంతం సందర్శించనున్న పిడి మాణిక్యం చౌహాన్

## గ్రాస్ రూట్ లెవెల్ కనెక్షన్ కి అత్యంత ప్రాధాన్యతనియ్యాలి

-ప్రజలకు సమయం ఇచ్చి వారి సాధక బాధకాలు తెలుసుకోవాలి

-మీసేవ, మండల ఆఫీసుల్లో అయ్యే పనులు కార్యకర్తలు, నాయకులు చేసి పెట్టాలి

-గ్రూప్ ఇజానికి తావియ్యకూడదు

'యునైటెడ్ ఈ స్టాండ్ డివైడెడ్ లీ ఫాల్' అన్న నానుడి ఎరిగి కలిసికట్టుగా ముందుకెళితే మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

-ముఖ్య నాయకుల సమావేశంలో త్రిషా దామోదర




# ప్రజలతో మమేకం అయ్యేందుకే జనహిత పాదయాత్ర



పాదయాత్రలు కాంగ్రెస్ సంస్కృతిలో భాగం

పాదయాత్రలతో ఎన్నో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

ప్రజల సాదక బాధకాల్లో పాలుపంచుకొని, ప్రభుత్వానికి నివేదించేందుకే ఈ పాదయాత్ర

టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్

# కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ తో కెసిఆర్ ,హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయం

ముంపు గ్రామాల ప్రజల బాధ తప్పక తగులుతుంది

కాంగ్రెస్ తోనే అందరికి న్యాయం

డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 2** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై జస్టిస్ పిసి గోష్ నివేదికను ప్రభుత్వానికి ఇచ్చిందని రేపో మాపో కెసిఆర్ ,హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు.చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన మండల పరిధిలోని రంగనాయక సాగర్ ,అనంతగిరి సాగర్ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం ఇవ్వకుండా ,ఓకే ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు రెండు రకాల పరిహారాలు ఇచ్చి మోసం చేశారన్నారు.అంతే కాకుండా రైతులకు తక్కువ పరిహారం చెల్లించి మోసం చేసి ,కెసిఆర్ ,హరీష్ రావు లు మాత్రం ప్రాజెక్టు ల పేరుతో కోట్లు సంపాదించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాజెక్టు పేరుతో దోచుకున్న తీసుకుంటుందన్నారు. ప్రాజెక్టు ల్లో భూములు కోల్పోయిన రైతులను పరిహారం చెల్లించుటలో బాధ పెట్టారని ,రైతుల కన్నీటి బాధ తగిలి కెసిఆర్ ,హరీష్ రావు జైలుకు పోతారన్నారు.కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చి ప్రాజెక్టు లు నిర్మించారని అన్నారు .కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి పై జరిపిన విచారణ యొక్క రిపోర్ట్ ప్రభుత్వానికి అందిదని ,ఈ అవినీతిలో భాగమైన ప్రతి



ఒక్కరిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ,రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం నుండి లబ్ది పొందే విధంగా పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే అన్నివర్గాల ప్రజలు సురక్షంగా ఉంటారని ధీమావ్యక్తం చేసారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ గౌడ్ , డైరెక్టర్ మహేందర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు బర్ల స్వామి,ఎస్సి సెల్ కన్వీనర్ గణపతి ,చిన్నకోడూరు గ్రామ అధ్యక్షుడు గుడిమల్ల మల్లేశం ,నాయకులు కర్నె శ్రీనివాస్ రెడ్డి ,పట్నం కనకయ్య ,ఎల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మహిళా యోగ పోటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్ధిపేట పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుకరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చింది. మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలి, ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించింది. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదు ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమే. పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారు. ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదు.యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చు మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఎం కాదు అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలి ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలి.జంక్ ఫుడ్ తినవద్దు మితమైన ఆహారం అమితమైన ఆరోగ్యం వాకింగ్ యోగా లాంటివి అవసరం పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అవసరం కాబట్టి గేమ్స్ లాంటివి ఆడించాలి. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారు యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుంది ఆన్ లైన్స్ గేమ్స్ ఆడకండి. సిద్ధిపేట ఈరోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వారిని అభినందిస్తున్నాను మీకు నా సహకారం ఎల్లపుడూ ఉంటుందిఎందుకంటె ఆరోగ్యం ఉంటె అందరూ బాగుంటారు.

## బైక్ నిప్పంటించిన గుర్తుతెలియని దుండగులు




**నంగునూరు (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రెటరీగా ఎండి గౌసోద్దీన్ తండ్రి సలీం గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్నాడు, ఈరోజు తేదీ 02.08.2025 నాడు ఉదయం 9:30 గంటల సమయంలో తన యొక్క విధుల్లో భాగంగా పంచాయతీ సెక్రెటరీ తన యొక్క ఫ్యాషన్ బైక్ వెహికల్ నెంబర్ ఏపీ 23 ఆర్ 1196 పై వైకుంఠధామం దగ్గరికి వెళ్లి బండి పార్క్ చేసి లోపలి కి వెళ్లి నర్సరీ పనులు చేసుకుంటుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సెక్రెటరీ యొక్క ఫ్యాషన్ బండిని పెట్రోల్ పోసి కాలబెట్టినారు అని సెక్రెటరీ గౌసోద్దీన్ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజగోపాల్పేట కేసు నమోదు చేసి అని దర్యాప్తు చేపట్టడమైనదని తెలిపారు

## తెలంగాణలో మళ్లీ తాగునీటి కష్టాలు మొదలు

ఖా బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

గ్రామం లో బోరు బావులు బోరింగులు లేవంటూ ఆందోళన



**ఆగస్టు 02 ( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా మిడిదొడ్డి మండల కేంద్రంలో శనివారం రోజు మిషన్ భగీరథ తాగునీరు గత మూడు రోజుల నుండి రావడం లేదంటూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి, అనంతరం వారు మాట్లాడుతూ మూడు రోజుల నుండి త్రాగునీరు రావడంలేదని ఇండ్లలో త్రాగునీరు రాకపోవడంతో స్కూల్ పిల్లలకు అదేవిధంగా కూలీ కార్మికులకు వ్యవసాయ కార్మికులకు ఎంతో అవస్థలు పడుతున్నారని అన్నారు అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గారు అందుబాటులో ఉండడం లేదని ఇక ముందైనా ఏఈ గారు అందుబాటులో ఉండి మిషన్ భగీరథ తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు

## స్పానిష్ విభాగం నుండి వచ్చిన మొదటి తెలుగు పరిశోధక విద్యార్థి

స్పాన్సిస్ విభాగంలో పీహెచ్డీ పూర్తిచేసిన రాజేష్

గిరిజన విద్యార్థికి డాక్టరేట్ అవార్డు ప్రధాన పట్ల పలువురు హర్షం



**హుస్నాబాద్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** ఇంగ్లీష్, విదేశీ భాషల విశ్వవిద్యాలయంలో స్పానిష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని కుమార్ పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం కోక్యతండా గ్రామానికి చెందిన హలవత్ రాజేష్ పీహెచ్డీ పూర్తి చేయడంతో ఈ విభాగం నుండి వచ్చిన మొదటి తెలుగు పరిశోధక విద్యార్థిగా గుర్తింపు పొందారు. స్పానిష్ భాషలో లాటిన్ అమెరికా, భారతదేశం (తెలుగు) నుండి నవలల పర్యావరణ విమర్శనాత్మక విశ్లేషణ లో భాగంగా ఒక తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అవార్డు ప్రకటించింది. విద్యార్థి రాజేష్ తమ విభాగంలో పరిశోధన పూర్తి చేయడం గర్వంగా ఉందని స్పానిస్ విభాగం పిహెచ్డి వాణి హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు గిరిజన విద్యార్థి స్పానిష్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేయడం పట్ల హలవత్ కృష్ణ, నాగేశ్వరరావు, నరసింహారావు, గుగులోతు రాజు నాయక్, పూదరి వరప్రసాద్ గౌడ్, కక్కెర్ల రవీందర్ గౌడ్, బానోతు సైదా నాయక్ అభినందించారు.

# ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు

-నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం
-ప్రతి రోజు 2 గంటలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు
-మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాల ఏర్పాటు
జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు



**తూప్రాన్ ప్రజా జ్యోతి ఆగస్టు 02** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. శనివారం తూప్రాన్ పట్టణం లో దాతల సహకారం తో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగ తనలను నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.ఒక వేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని,సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలను అరికట్టడం జరిగిందని,జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న ప్రమాదాలకు ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.కావున జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నామని అందులో బాగంగా ప్రతి రోజు 2 గంటలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపడుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్ మహేందర్ మరియు తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు రంగా కృష్ణ, వెంకట రాజా గౌడ్ ,జాన్ రెడ్డి , సందీప్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం అయ్యేందుకే జనహిత పాదయాత్ర

-పాదయాత్రలు కాంగ్రెస్ సంస్కృతిలో భాగం
-పాదయాత్రలతో ఎన్నో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది
-ప్రజల సాదక బాధకాల్లో పాలుపంచుకొని, ప్రభుత్వానికి నివేదించేందుకే ఈ పాదయాత్ర
-టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్





**అందోలు, ఆగస్టు02, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజల స్పందన ఏ విధంగా ఉందో తెలుసుకోవడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు తెలుసుకుని, వారి సాధకబాధకాల్లో పాలుపంచుకొని ప్రభుత్వానికి నివేదించడానికి జనహిత పాదయాత్ర చేపట్టినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా శనివారం జోగిపేట లోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను, పొదలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాదయాత్రలు కాంగ్రెస్ సంస్కృతిలో ఒక భాగం అని, మహాత్మా గాంధీ మొదలు రాహుల్ గాంధీ వరకు చేపట్టిన పాదయాత్రలు దేశంలో ఒక చారిత్రాత్మక మార్పు దిశగా సాగాయని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కార్యకర్తలకు సత్సంబంధాలు ఉండాలి – మంత్రి దామోదర అందోలులో జరిగిన జనహిత పాదయాత్ర లో భాగంగా రెండవ రోజు స్థానిక నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉదయం శ్రమదానం నిర్వహించిన అనంతరం పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందుకున్నటువంటి లబ్ధిదారుల లిస్ట్ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల దగ్గర ఉండాలని అన్నారు. ఎంతమందికి రైతురుణమాఫీ జరిగింది? కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల లబ్ధిదారులు ఎవరు? అనే లిస్టు కాంగ్రెస్ నాయకుల వద్ద ఉండాలని, ప్రభుత్వం నుండి లబ్ది పొందిన వారితో తరచూ మాట్లాడాలని, వారితో మంచి సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆందోలు నియోజకవర్గంలో రైతులకు రూ. 312 కోట్ల రుణమాఫీ జరిగిందని, గృహజ్యోతి పథకం కింద34 కోట్ల రూపాయలు 51 వేల మందికి లబ్ది జరిగిందని, గ్యాస్ సబ్సిడీ ఐదు కోట్ల 45 వేల మంది లబ్దిదారులకు, గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలలో పావలా వడ్డీని అందించలేదని దానిని మన ప్రభుత్వం పునః ప్రారంభించిందని అన్నారు. ఆందోలులో 11 కోట్ల వి ఎల్ ఆర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించినట్లు తెలిపారు, 15 కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ కింద, సీఎంఆర్ఎఫ్ నిధులు 7 కోట్లు, ఎల్ వో సి కింద నాలుగు కోట్ల రూపాయలు ఒక్క ఆందోల్ నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా 18 నెలల కాలంలో అందించిన సహాయంగా చెప్పారు. ఇలా ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన బెనిఫిషరీల జాబితా గ్రామ కమిటీల వద్ద ఉండాలని తెలిపారు. ఎన్నికల సమయంలో బెనిఫిషరీలను కలిసి ప్రభుత్వం ద్వారా అందిన సహాయాన్ని వివరించాలని కోరారు. ఇలా చేయడం ద్వారా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డా. సంజీవ రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్, త్రిష రాజనర్సింహ, చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, సురేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం.. బాలిక తల్లి ఫిర్యాదు తో. కేసు నమోదు..

ఎస్. ఐ. మధుసూదన్ రెడ్డి..

**కల్హేర్. 2.ఆగస్టు. ప్రజా జ్యోతి** . సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని 14 ఏళ్ల ఓ బాలిక అదృశ్యమైందని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు. కల్హేర్కు పక్కనే ఉన్న కామారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాలిక కల్హేర్లోని తన మేన మామ వద్ద ఉంటుంది. అయితే గురువారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్క ప్రాంతాల్లో ఎంత వెతికినా ఎక్కడ ఆచూకీ తెలియరాలేదు. బాలిక తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

## గంజాయి సాగు చేసిన, రవాణా చేసిన ప్రభుత్వ పథకాలు కట్



**సిర్గాపూర్ ఆగస్టు 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ప్రజలకు ఎస్సై మహేష్ ముఖ్య గమనిక. ఎవరైనా గంజాయి సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరన్నా అమ్మిన కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతోంది, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు కూడా కట్ చేయబడుతయాని. రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా గవర్నమెంట్ పతకాలు అన్ని నిలిపివేయబడుతాయని, జైలుకు వెళ్లడం జరుగుతుందని, గంజాయి సాగు, రవాణా, ప్రోత్సయించే పట్టుబడి జైలుకు వెళ్లిన వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్సై మహేష్ అన్నారు. అలాగే పత్తి చేన్లల్లో గానీ, కంది చేన్లల్లో గానీ, అంతర్ పంట గా వేసిన తెలుస్తోంది, కావున ఎవరికన్నా ఇన్ఫర్మేషన్ తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయ్యాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ఎస్సై మహేష్ అన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలి

మెదక్?లో వార్డుల్లో పర్యటించిన జిల్లా అడిషనల్? కలెక్టర్? నగేష్?



**మెదక్ (ప్రజాజ్యోతి) 02 ఆగస్టు** మెదక్? పట్టణంలో మున్సిపల్? అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఈ విషయంలో ప్రజలు సైతం అధికారులు, సిబ్బందికి సహకరించాలని జిల్లా అడిషనల్? కలెక్టర్? నగేష్? అన్నారు. వంద రోజుల యాక్షన్? ప్లాన్?లో భాగంగా శనివారం అడిషనల్? కలెక్టర్? పట్టణంలోని 23, 31వ వార్డుల్లో మున్సిపల్? కమిషనర్? శ్రీనివాస్? రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తడి, పొడి, హానికర మైన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాల్సిందిగా తెలిపారు. అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్? వ్యాధులు వ్యాపించకుండా దోమలు వ్యాప్తి చెందకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్? కమిషనర్? శ్రీనివాస్? రెడ్డి, సిబ్బందిని అడిషనల్? కలెక్టర్? నగేష్? ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యపై అడిషనల్? కలెక్టర్? నగేష్? దృష్టికి తీసుకురాగా వెంటనే నీటి సమస్యను తీర్చాలని... బోరు మోటార్ల ద్వారా పాత నల్లాలు వచ్చేలా చూడాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్? మున్సిపల్? ఇంఛార్జి శానిటరీ ఇన్స్?పెక్టర్? నాగరాజు, ఎన్విరాన్?మెంటల్? ఇంజనీర్? వెంకటేష్?, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, వాటర్? వర్క్?, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాస్ రూట్ లెవెల్ కనెక్షన్ కి అత్యంత ప్రాధాన్యతనియ్యాలి

-ప్రజలకు సమయం ఇచ్చి వారి సాధక బాధకాలు తెలుసుకోవాలి

-మీసేవ, మండల ఆఫీసుల్లో అయ్యే పనులు కార్యకర్తలు, నాయకులు చేసి పెట్టాలి

-గ్రూప్ ఇజానికి తావియ్యకూడదు

'యునైటెడ్ ఈ స్టాండ్ డివైడెడ్ లీ ఫాల్' అన్న నానుడి ఎరిగి కలిసికట్టుగా ముందుకెళితే మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

-ముఖ్య నాయకుల సమావేశంలో త్రిషా దామోదర



**అందోలు, ఆగస్టు 2, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సమయం ఇచ్చి, వారి సాధక బాధకాలు తెలుసుకుంటూ పార్టీ సింపథైజర్లతో 'గ్రాస్ రూట్ లెవెల్ కనెక్షన్' కలిగి ఉండాలని శనివారం అందోలులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో త్రిషా దామోదర అన్నారు. ఆందోలులో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ల జనహిత పాదయాత్ర సందర్భంగా పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో త్రిషా దామోదర పాల్గొని ప్రసంగించారు. ప్రజలతో మమేకం అవుతూ వారి సాధక బాధకాల్లో తోడుంటూ, పార్టీ కార్యకర్తలు నాయకులు నిరంతరం పార్టీ సింపథైసర్లకు దిక్సూచిగా ఉండాలని, ఏ పనికి ఎవరిని సంప్రదించాలో తెలియని ప్రజలకు మీసేవ, మండల కేంద్రాలు వంటి ఆఫీసుల్లో ఉండే చిన్నచిన్న పనులను కాంగ్రెస్ నాయకులు వెంటపెట్టుకొని తీసుకెళ్లి దగ్గరుండి చేయించడం, అప్పుడప్పుడు పార్టీ సింపథైజర్ల ఇళ్లకు వెళ్లి మాట్లాడడం ద్వారా గ్రాస్ రూట్ లెవల్ కనెక్షన్ పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రజలకు ఏ పథకాలు అందినవో? ఏ పథకాలు అందలేవో? తెలుసుకొని మనతో అయిన సహాయం చేయాలని పార్టీ ముఖ్య నాయకులకు సూచించారు. నాయకుల మద్య, కార్యకర్తల మధ్య ఎలాంటి గ్రూప్ ఇజానికి తావియ్యకుండా కలిసికట్టుగా పనిచేయడం ద్వారా మరోసారి ఆందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మలో అధికారుల చేతివాటం





ఇండ్ల నిర్మాణం పేరుతో ఘరానా దోపిడి

ఏఈ మాటను పక్కనపెట్టిన పంచాయతీ సెక్రటరీ

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు..... పిడి

వరిగుంతం సందర్శించనున్న

పిడి మాణిక్యం చౌహాన్

**కొల్చారం ఆగస్ట్ 2 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేదకు నివాసం ఉండాలని ప్రణాళికతో ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేశారు. ఇక్కడ వరకు బాగానే ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంజనీరింగ్ పేరుతో లబ్ధిదారుల వద్ద ఘరానా దోపిడీకి పాల్పడడం విశేషం. మండలంలోని వరిగుంతం గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు 25 మందికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయగా కూలి చేసుకొని జీవనం గడుపుతున్న పేద లబ్ధిదారుల నుండి ఇందిరమ్మ ఇండ్లను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఇంజనీర్ సహకారం తో వేల రూపాయలకు లబ్ధిదారుల నుండి వసూల్ చేస్తూ ఘరానా మోసం చేస్తున్నారు. ఇందులో విడతల వారీగా ఒప్పందం చేసుకొని ముగ్గు పోసినప్పుడు రెండువేలు, పిల్లర్స్ నిలబెట్టినప్పుడు రెండువేలు, మళ్లీ ఆ ఇంజనీరింగ్ సందర్శిస్తే రెండువేలు, అదనంగా మరో సారి వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది అని ఆలా అయితేనే ముగ్గు పోసి పనులు ప్రారంభిస్తామని నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రైవేట్ ఇంజనీర్ కరాఖండిగా చెప్పినసినట్టు లబ్ధిదారులు వాపోయారు. ఈ విషయమై ఇదివరకు ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ దృష్టికి వెళ్లగా ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రైవేటు ఇంజనీరు లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూల్ చేయడం ఏమిటని గ్రామ పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించారు. అప్పటినుండి గ్రామ సెక్రెటరీ తన కేమి తెలియదన్నట్టు చూస్తున్నారని గ్రామ అధ్యక్షులు గోవర్ధన్ విలేకరుల కు వివరించారు .ప్రభుత్వము అర్హులైన పేదలకు ఐదు లక్షలు మంజూరు చేసిందని ప్రభుత్వం చెపుతుంటే ప్రైవేట్ ఇంజనీర్ తో కలిసి లబ్ధిదారుల వద్ద దోపిడీకి పాల్పడడం సరైన విధానం కాదని హెచ్చరించారు. కలెక్టర్ ఆశయం నిరంతర ప్రక్రియ..మెదక్ జిల్లాలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ప్రతిరోజు వివిధ గ్రామాలలో పర్యటిస్తూ పరిశీలించి సూచనలు ఇస్తూ పటిష్టమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశిస్తున్నారు. ముమ్మరంగా నిరంతర ప్రక్రియగా కలెక్టర్ పర్యటిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో ప్రైవేటు ఇంజనీర్ ను ఆసరాగా చేసుకుని లబ్ధిదారుల నుండి డబ్బులు దండుకోవడం పట్ల పలు అనుమానాలకు దారితిస్తుంది. క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర విచారణ చేపడితేనే అవినీతికి పాల్పడిన వారెవరో తేలిపోతుందని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వరిగుంత్తం సందర్శిస్తాపి డి మాణిక్యం చౌహాన్ అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ నిర్మాణం చేయుటకు మండల ఏఈ మరియు పంచాయితీ సెక్రెటరీ ముగ్గు పోస్తున్న సమయంలో దగ్గరుండి మార్కింగ్ చేయవలసి ఉంటుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్ వివరణ ఇచ్చారు. మార్కింగ్ చేసిన తర్వాత లబ్ధిదారులు మేస్త్రీలతో నిర్మాణ పనులు చేయించుకోవలసి ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ నిర్మాణాల పనులను పరిశీలించడానికి మంగళవారం మండలంలోని వరిగంతం గ్రామాన్ని సందర్శించి ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్ తెలిపారు.

## టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లా కూతురు.

ఈ నెల 7న జయరెడ్డి వివాహానికి మీడియా మిత్రులకు ఆహ్వానం



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలోని మీడియా మిత్రులకు జయరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలు అందజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కూతురు జయరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలను ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి నర్సింలు స్వయంగా కొండాపూర్ మీడియా మిత్రులకు అందించారు. వివాహ మహోత్సవంలో అందరూ పాల్గొని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు. యూత్ యూత్ ప్రెసిడెంట్ అశోక్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు. గోపాల్.రాజు పాల్గొన్నారు

## అభివృద్ధి పెర గుడిని స్వాధీనం చేసుకోవడం విడ్డూరం

ఎండోమెంట్లోని దేవాలయాలకు దూప దీప నైవేద్యాలకు డబ్బులు లేవు

ఎంపీ రఘునందన్ రావు




**మెదక్ (ప్రజాజ్యోతి)**మెదక్ జిల్లా కేంద్రం కోదండ రామాలయంలో దేవాదాయ శాఖ అధికారులు హుండీ, ఫంక్షన్ హాల్ ను తాళం వేసి వేశారు. విషయం తెలుసుకున్న ఎంపీ రఘునందన్ రావు రామాలయాన్ని శనివారం సందర్శించారు. మొదటగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు 2008 లో వేణుగోపాల స్వామి దేవాలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ లో కలిపారని ఇప్పటివరకు ఆ దేవాలయానికి కనీస అభివృద్ధికి, దీప దూప నైవేద్యాలకు సైతం నోచుకోలేదని అన్నారు. దేవాదాయ శాఖలో ఉన్న దేవాలయాలకు దూప దీప నైవేద్యాలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. దేవాలయా నికి సంబంధించి ఎవరైనా తప్పు చేస్తే కేసు విచారణ కమిటీ సిద్ధంగా ఉంటుందని, విచారణ జరిపి తప్పని తేలితే వారిని శిక్షిద్దామన్నా రు. కానీ ఎవరో ఒకరిద్దరు తప్పు చేస్తే దాన్ని తీసుకొచ్చి దేవాలయానికి నష్టం చేసే పనిచేయదు అన్నారు. అందరం కూర్చుని సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప దేవాలయాల పేరిట ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే రామ భక్తులు, బీజేపీ కార్యకర్తలు వెనక్కి తగ్గారని అన్నారు.ఎంపీ వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, గడ్డం కాశీనాథ్, సత్యనారాయణ,బండ నరేందర్, సతీష్, రంజిత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ ఎంఈఓ దంపతులకు భద్రాచల రామయ్య తలంబ్రాలు

**1కోటి 20లక్షల రామనామాలు లిఖించిన రిటైర్డ్ ఎంఈఓ దంపతులు**

**భక్తిలో వీరి సేవ అమోఘం: రామకోటి రామరాజు**



**గజ్వేల్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 02:** భద్రాచల రాములవారి కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన రిటైర్డ్ ఎంఈఓ యెలగందుల సుకేందర్ లక్ష్మీ దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలనుండి 1కోటి 20లక్షల రామనామాలు లిఖించి రామకోటి సంస్థకు అందించి భక్తిని చాటుకున్న గొప్ప భక్తులని కొనియాడారు. వీరి ఆధ్యాత్మిక సేవ అమోఘం అని, ఎంతో మంది దంపతులకు వీరు ఆదర్శంగా నిలిచారన్నారు. రామకోటి సంస్థకు ఆదర్శ దంపతులుగా నిలిచారన్నారు. భద్రాచల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించి, ఇప్పుడు కళ్యాన తలంబ్రాలు అందజేస్తున్నామన్నారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

# అక్రమ డిప్యూటేషనలను వెంటనే రద్దు చేయాలి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్**




**రాయపోల్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ మండలంలోని వీరా నగర్, వీరారెడ్డిపల్లి, వడ్డేపల్లి, బేగంపేట, సయ్యద్ నగర్, రాంసాగర్, కొత్తపల్లి, రాయపోల్,అనాజీ పూర్ పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి పైరవీలకు తావు లేకుండా కౌన్సిలింగ్ సిస్టం తీసుకురావడం జరిగిందని కానీ ప్రస్తుతం విద్యా శాఖలో వర్క్ అడ్జస్టెంట్ ల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ల ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని వెంటనే నిబంధనలకు విరుద్ధంగా పైరవీలతో కేటాయించిన డిప్యూటేషన్లు రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై నుంచి ప్రకటించాల్సిన పి ఆర్ సి ని 40 శాతం ఫిట్మెంటుతో వెంటనే ప్రకటించి అమలు చేయాలని,ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 5న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కనకయ్య సీనియర్ నాయకులు కరుణాకర్ మెట్టయ్య, వరప్రసాద్, యాదయ్య, నాగ స్వామి, అమరేందర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 6న గద్దర్ రెండవ వర్ధంతి సభ కు తరలి రావాలి

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్.**



**రాయపోల్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 రవింద్రభారతి హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పిడిత ప్రజల విముక్తి కోసం గద్దరన్న జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో గద్దరన్న రెండవ వర్ధంతి సభను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు తరలిరవాలని కోరారు. రవీంద్ర భారతి హైదరాబాద్ లో ఆగస్టు 6 న మధ్యాహ్నం 2:00 గంటల నుంచి రాత్రి 10:00 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి ఉషనగళ్ళ శ్రీనివాస్, జర్నలిస్టు మహేష్, తుడుం ప్రశాంత్, షాదుల్, అప్పగ్రు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే చర్యలు తప్పవు

**ఎస్సై మహమ్మద్ మొహినోద్దీన్**




**కొల్చారం (ప్రజాజ్యోతి)** అసాంఘిక కార్యక్రమా లు,గాని చట్టవిరుద్ధ మైన పనులు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహినోద్దీన్ అన్నారు. కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మీడియా తో మాట్లాడారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య వస్తే నేరుగా గాని, ఫోన్ ద్వారా గాని తెలపాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సహకారం ఉండాలని అన్నారు.

## భారత జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళి

**అవాలతో అద్భుత చిత్రం వేసిన రామకోటి రామరాజు**




**గజ్వేల్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 02:** భారత జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య గారి చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు పట్టణానికి చెందిన శ్రీరామకోటి. భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ జెండా రూపకల్పనతో ప్రజల్లో దేశభక్తిని, జాతీయ భావాన్ని రగిలించి, తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటరన్నారు. జాతీయోద్యమంలో కీలక పాత్ర వహించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య గారే అన్నారు.

## ఈ నెల 6న గద్దరన్న ద్వితీయ వర్ధంతి

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



**గజ్వేల్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 02:** ప్రజాయుద్ధనౌక గద్దరన్న ద్వితీయ వర్ధంతి సభను జయప్రదం చేయాలనే గొడపత్రికను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు.. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ ఈ నెల 6న గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతి లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు ప్రజా యుద్ధనౌక గద్దరన్న ద్వితీయ వర్ధంతి సభను నిర్వహించనున్నరన్నారు. గద్దరన్న సానుభూతిపరులు పెద్దెత్తున్న హాజరవుతున్న క్రమంలో మనం కుడా భాగస్వామ్యమై బహుజన విప్లవ విరునికి ముద్దుబిడ్డ గనుక ప్రతి ఒక్కరు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ప్రతి ఒక్కరికి డిబిఎఫ్ మిగతా ప్రజాసంఘాల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి నాయకులు కనకప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఆరేకుల మంజీరా దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షులు పి కిరణ్,సీనియర్ అంబేద్కర్ సంఘ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.